ఆదివాసీల సమస్యలు పరిష్కరించడానికి

# ఎస్టీ కమిషన్ ఒక కోర్టు లాంటిది

- అధికారులు గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలి
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్
- కొండరెడ్ల గిరిజనులకు ప్రవేశపెట్టే ప్రతి పథకం 100 శాతం సబ్సిడీతో లభిస్తుంది: జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్






**ములకలపల్లి మార్చి 17 నవభూమి:** అధికారులు గిరిజనులకు సేవ చేయాలనే దృక్పథంతో ఈ జిల్లాలో పనిచేస్తున్నారని, గ్రామాలలో పనిచేసే గ్రామ సెక్రటరీలు అధికారులకు, గ్రామ ప్రజలకు వారధిగా ఉండి వారికి సంబంధించిన సమస్యలను పరిష్కరించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం ములకలపల్లి మండలం చంద్రుకుంట గ్రామంలో పోడు పట్టా రైతుల కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా పోడు పట్టా భూములలో బోర్లు వేయించుకున్న గిరిజన రైతులకు సంబంధించిన బోర్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనుల కుటుంబాల సంక్షేమానికి, వారి సమస్యలు పరిష్కరించడానికి ఎస్టీ కమిషన్ ఒక కోర్టు లాంటిదని, ఏ సమస్యనైనా లిఖితపూర్వకంగా తెలిపితే తప్పనిసరిగా పరిష్కరిస్తామని అన్నారు. కొండరెడ్ల గిరిజనులకు ప్రవేశపెట్టే ప్రతి పథకం 100 శాతం సబ్సిడీతో లభిస్తుందని, జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్నవి జిల్లా కలెక్టర్ పరిష్కరిస్తారని, ఐటీడీఏ పరిధిలో ఉన్నవి ప్రాజెక్టు అధికారి పరిష్కరిస్తారని, మిగతావి నా దృష్టికి తీసుకొని వస్తారని తప్పనిసరిగా అన్ని సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అధికారులు గిరిజన రైతులకు అవగాహన కల్పించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పండే పంటలు వేసుకునేలా చూడాలని పోడు పట్టాలందిన రైతులు కొత్తగా పోడు కొట్టకుండా ఉన్న వాటిని సాగు చేసుకోవాలని, మిగిలిన గిరిజన రైతులకు తప్పనిసరిగా పోడు పట్టాలు అందిస్తారని, తమ పొలాలకు తప్పనిసరిగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తారని, ఐటీడీఏ ద్వారా ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం కొండరెడ్ల గిరిజనులకు అందే విధంగా చూస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ..ఫారెస్ట్ భూములకు సంబంధించిన పొడు పట్టాలు 70 వరకు పెండింగ్లో ఉన్నాయని వాటిని డీఎల్సి సమావేశం ద్వారా పరిష్కారం చేస్తామని, పోడు పట్టాలకు సంబంధించిన గిరిజనులు ఎవరు అధికారుల చుట్టూ తిరగవలసిన పనిలేదని గ్రామంలో ఒక జాబితా తయారుచేసి అందరికీ పోడు పట్టాలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్క గిరిజన కుటుంబాలు తాతల కాలంనాటి సంస్కృతి సాంప్రదాయాలు మరవకూడదని ప్రతి ఒక్కరు సబ్సిడీ ద్వారా అందించే రుణాలు లబ్ధి పొంది తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే విధంగా వ్యవసాయం చేసుకోవాలని ముఖ్యంగా ఇప్ప పూలకు సంబంధించిన మొక్కలు మల్బరీ తోటలు కుంకుడుకాయ మొక్కలు, కరక్కాయ మొక్కలు విరివిగా వేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని, అలాగే పామాయిల్ మొక్కలు వేసుకొని అందరి పంటలుగా మునగ చెట్లు వేసుకోవాలని ఆరు నెలల్లో ఆదాయం తప్పనిసరిగా సమకూరుతుందని అన్నారు. అధికారులు వినకపోతే నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు అందిస్తామని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ పిల్లలను బాగా చదివించి వృద్ధిలోకి వచ్చేలా చూడాలని అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మాట్లాడుతూ పోడు భూముల సమస్యలకు సంబంధించిన 60 మంది గిరిజన రైతులకు 218 ఎకరాల పోడు పట్టాలు అర్హులైన వారికి అందజేశామని,పోడు పట్టాలు అందిన గిరిజన రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడితో వచ్చే పంటలు వేసుకోవాలని అందుకు కరెంటు బోరు మోటార్లు విద్యుత్ కనెక్షన్ తప్పనిసరిగా ఇప్పిస్తామని, పంటలు వేసే విధానంలో కూడా మార్పులు చేసుకోవాలని, కొత్తగా ఎవరు కొట్టవద్దని ఉన్నదాంట్లోనే ఆదాయ వనరులు పెంచుకొని పంటలు బాగా పండించుకొని ఆర్థికంగా అభివృద్ధిలోకి రావాలని అన్నారు. అనంతరం గ్రామస్తులు వారి యొక్క గ్రామంలోని సమస్యలను ఎస్టీ కమిషన్ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాదరావు, ఆర్డీవో మధుసూదన్, డిఎఫ్ఓ కృష్ణ గౌడ్, ఎస్సీ ఎంపీడీసీఎల్ మహేందర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏఇ సున్నం రాంబాబు, తాసిల్దార్ పుల్లారావు, ఎంపీడీవో రేవతి, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకి

# మంత్రి తుమ్మల ధన్యవాదాలు



**హైదరాబాద్ మార్చి 17 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** ఈనెల 24వ తేదీ నుండి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు దర్శనం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టిటిడి బోర్డు నిర్ణయం తీసుకుంది. గతంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణలోని ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు దర్శనం అవకాశం కల్పించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ దశలో ఈనెల 24వ తేదీ నుండి అవకాశాన్ని కల్పించినందుకు తెలంగాణ ప్రభుత్వం తరపున రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, టిటిడి బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడు కి, పాలకమండలి సభ్యులకు మంత్రి తుమ్మల తన అభినందనలు ధన్యవాదాలు తెలిపారు

నవభూమి

జిల్లా అనుబంధం

18 మార్చి ,2025 మంగళవారం పేజిలు:9

www.epaper.navabhoomi.in


# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- అదనపు కలెక్టర్‌లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి







**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 17:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ ప్రజల అర్జీల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించరాదని, గ్రీవెన్స్ లో అందించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామానికి చెందిన బి. ఆదెమ్మ గ్రామంలో సర్వే నెంబర్ 231 లో ఎకరం 3 గుంటల భూమి తన భర్త పేరు మీద ఉన్న భూమికి, తన ఆడపడుచు నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా పాసు బుక్కు తీసుకున్నారని, తమ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేయగా, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం దొరన్ననగర్ కు చెందిన జి. నరేష్ తన భార్య కు సెప్టెంబర్ నెలలో ప్రెగ్నెన్సీ కన్ ఫార్మ్ అయిందని, మా మధ్య కొన్ని గొడవలు జరుగడం వల్ల తన అనుమతి లేకుండా 5 నెలల గర్భవతికి వారి కుటుంబ సభ్యులు అబార్షన్ చేయించారని, దీనిపై తగిన చర్యలు తీసుకొని చట్టరీత్యా కేసులు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలానికి చెందిన కే. సత్యవేణి బిఎస్సీ బి.ఎడ్ చేసానని తనకు కంప్యూటర్ ఆపరేటింగ్ వచ్చని, తనకు ఏదైనా ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరం టేకులపల్లి కేసిఆర్ టవర్స్ కు చెందిన ఎస్.కే. హసీన బ్లాక్ నెంబర్ 30 ఎఫ్ 2 లో నివాసం ఉంటున్నానని, ఇంటిలో షాట్ సర్క్యూట్ జరిగిందని, ఇల్లు మొత్తం బూడిద అయిందని, తనకు పరిహారం అందించి సాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రామవరం మాత శిశు అస్పత్రికి

# పురిటి నొప్పులు కాన్పునకు లేదు భరోసా

- తరచూ వరంగల్ కు రిఫర్ చేసి చేతులు దులుపుకుంటున్నారు
- రిఫరల్ కేసుల్లో 108లోనే సాధారణ కాన్పులు
- 2 నెలల్లో ఇలా 108లో మూడు కాన్పులు



## దండి భాస్కర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు బహుమతుల పంపిణీ



**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 17:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో గల అయోధ్య నగర్-4లో మాతృశ్రీ ఫౌండేషన్ సౌజన్యంతో దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 80 మంది మహిళలకు బహుమతులుగా బాక్సులను సోమవారం అందజేశారు. వీటిని మహిళా దినోత్సవం సందర్భంగా పోటీలలో పాల్గొన్న మహిళలకు సిపిఐ నాయకులు, ట్రస్ట్ నిర్వహుకులు దండి రంగారావు ప్రోత్సాహకంగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ క్రాస్ రోడ్ శాఖా కార్యదర్శి వెంపటి సురేందర్, యువజన సంఘం సభ్యుడు అక్రం(చోటు), మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు జాస్మిన్, చాందిని, కాలనీవాసులు జ్వాల, రాధిక, లక్ష్మీరెడ్డి, ప్రసన్న, రత్న తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల వేతనాలు పెంచండి: సిపిఎం



**జూలూరుపాడు,మార్చి 17 (నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్రంలో ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఆశాలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లించాలని,మట్టి ఖర్చులు 50 వేలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని సీనియర్ ఆశా వర్కర్లకు ఏఎన్ఎం ట్రైనింగ్ ఇచ్చి ప్రమోషన్లు ఇవ్వాలని తదితర సమస్యలపై రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మండల వైద్యాధికారుల కు వినతి పత్రాలు సమర్పించారు. దానిలో బాగంగా సోమవారం స్థానిక వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లుకు సి ఐ టి యు మండల నాయకులు యాసా నరేష్ అధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల హామీలు నెరవేర్చాలని లేని పక్షంలో భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆశా కార్యకర్తల జిల్లా అధ్యక్షురాలు పూనెం ఝాన్సీ సభ్యులు వెంకటలక్ష్మి,పద్మ,సరోజ తదితరులు పాల్గొన్నారు

## ఏదులాపురం మునిసిపల్ కమీషనర్‌గా ఆళ్ల శ్రీనివాసరెడ్డి బాధ్యతల స్వీకరణ

**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి17:** ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ గా ఆళ్ల శ్రీనివాస రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టరేట్ లోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.



# ఆరెంపుల హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు





**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 17:** మండలంలోని ఆరెంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు సోమవారం శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రధానోపాధ్యాయులు ఆమంచి సత్యనారయణ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా.. మాజీ రూరల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బండి జగదీష్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు పరీక్షలను ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా రాసి మంచి మార్కులు తెచ్చుకొని ఉత్తీర్ణత సాధించి తల్లి తండ్రులు, గురువులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. పరీక్ష రాసే ప్రతి ఒక్క విద్యార్థికి మంచి దుస్తులు బహుమతిగా అందజేస్తానని తెలిపారు. మండల సి ఐ టి యూ నాయకులు పెరుమాళ్ళపల్లి మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అయిపోయేంత వరకు మొబైల్స్, టీవీలు చూడొద్దని, విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించి తల్లితండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. ఈ వీడ్కోలు సమావేశంలో విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు, జామెంట్రి బాక్సులు, పెన్నులు, స్కేళ్లను రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి పప్పుల రమాదేవి, పెరుమాళ్ళపల్లి ప్రభాస్ అందజేశారు. అలాగే ఉత్తీర్ణత సాధించే ప్రతిఒక్క విద్యార్థికి నగదు ప్రోత్సాహకాలను అందజేస్తామని ఉపాధ్యాయులు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు దావూద్, రిటైర్డ్ ఆర్ ఐ బొడ్డు కనకయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎం సి చైర్మన్ పప్పుల రమణ, ఏ ఏ పి సి చైర్మన్ పి.విజయ, గత నెల రోజులుగా ఉచితంగా చల్లని నీటిని అందజేస్తున్న ఎస్ కె హైమత్, ఉపాధ్యాయులు కమల, ఎం.సతీష్, సి హెచ్ అశోక్, సుధాకర్, పార్వతి, కృష్ణ, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

**ఏన్కూరు, నవభూమి, మార్చి 17:** పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏసిపి రఘు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తల్లాడ మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన రుద్రాక్షల వినయ్ కుమార్( 34) పాల్వంచ పట్టణానికి చెందిన కళ్యాణి తో గత కొన్నేళ్ల క్రితం వివాహం అయింది. వీరికి ఇద్దరు సంతానం. కళ్యాణి తల్లిదండ్రులు గత కొన్ని సంవత్సరాలుగా కూలి పని చేసుకుంటూ ఏనుకూరులో నివాసం ఉంటున్నారు. కళ్యాణి భర్త మద్యానికి బానిసై తరచు వేధిస్తున్నాడని, ఈనెల 5 బుధవారం చేతులతో కాళ్లతో తన్ని కొట్టి హింసించినట్లు తెలిపారు. దీంతో ఈనెల 6 తేదీన ఏన్కూరు పోలీస్ స్టేషన్లో భార్య ఫిర్యాదు చేసిందని అన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు భార్యాభర్తలను కౌన్సిలింగ్ చేయడానికి ప్రయత్నించగా భర్త సహకరించలేదని తెలిపారు. అనంతరం కళ్యాణి భర్త వినయ్ కుమార్ ఒక్కడే 15వ తేదీ శనివారం సాయంత్రం పోలీస్ స్టేషన్ వచ్చాడు. భార్యాభర్తలు ఇరువురు లేకపోవడంతో ఇద్దరిని కలిసి రమ్మని పోలీసులు వినయ్ కు చెప్పి ఇంటికి పంపించారు. అనంతరం 17వ తేదీ సోమవారం ఉదయం వినయ్ ద్విచక్ర వాహనంపై పోలీస్ స్టేషన్కు వచ్చి తన వెంట తెచ్చుకున్న పురుగుల మందును స్టేషన్ ఎదుట త్రాగాడు. గమనించిన పోలీసులు వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బంధువులు ఖమ్మం



తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు తెలిపారు. వినయ్ పోలీస్ స్టేషన్లో పోలీసులు విధులకు ఆటంకం కలిగించడం, భార్యని హింసించినందుకు రెండు వేరువేరు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిపి రఘు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ ముత్తి లింగం ఎస్సై రఫీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కెయులో యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు

**గుండాల మార్చి 17 నవభూమి:** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తూ పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో మార్చి 18న యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ నరేందర్ విద్యార్థులను కోరారు. సోమవారం పి.డి.ఎస్.యు. గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నాల్లో యు.జీ.సి. నూతన ముసాయిదా రూపొందించి, భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలో పొందుపరిచిన విద్యారంగాన్ని తన




గుప్పెట్లోకి తీసుకొని విద్య రంగాన్ని పూర్తిగా కాషాయీకరించడమే కాకుండా ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పగించే కుట్రలకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి 18న కేయూ లో నిర్వహించే యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్య, దేశంలోని వివిధ యూనివర్సిటీ విద్యార్థుల ప్రతినిధులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు విద్యార్థులు, అధ్యాపకులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు గుండాల మండల నాయకులు ఆశ జ్యోతి, నందిని, శ్వేత, పూజ, పూజిత, పావని, గంగాభవాని, సృజన, రిషిత తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయండి



**జూలూరుపాడు, మార్చి 17 (నవభూమి ప్రతినిధి)-** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాస రోశయ్య అన్నారు.సోమవారం మండల కేంద్రం లో జరిగిన రైతు సంఘం ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని అయన డిమాండ్ చేశారు.ఈనెల 19న పాల్వంచ మండలంలోని జగన్నాధపురం లో జరిగే జనరల్ బాడీని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,ఎల్లంకి మధు,చెరుకుమల్లి రాజేశ్వరరావు, వెంకటి పాల్గొన్నారు

# ఖమ్మం మధ్య గేటు వద్ద అండర్ పాస్‌కు రైల్వే మంత్రి హామీ

## ఎంపీ రవిచంద్ర వినతికి సానుకూల స్పందన



**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 17:** ఖమ్మం నగరంలోని రైల్వే మధ్య గేటు సమస్యకు శాశ్వత పరిష్కారానికి హామీ లభించింది. ఈ మేరకు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం పార్లమెంటులో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసారు. మధ్య గేటు ప్రాధాన్యత, వ్యాపార, వాణిజ్య సంబంధాలు, రెండు పట్టణ ప్రాంతాల కలయిక తదితర అంశాలపై ఆయన రైల్వే మంత్రికి సోదాహరణంగా వివరించారు. ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించిన మంత్రి మధ్య గేటు వద్ద అండర్ పాస్ నిర్మాణం పై సాధ్యాసాధ్యలను పరిశీలించాలని రైల్వే ఉన్నతాధికారులకు సూచించారు. ఖమ్మం మధ్య గేటు సమస్య పై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రైల్వే శాఖ పై రాజ్యసభలో జరిగిన చర్చలో ఎంపీ రవిచంద్ర మధ్య గేటు సమస్యను ప్రముఖంగా ప్రస్తావించారు. కమాన్ బజార్, గాంధీ చౌక్ ప్రాంతాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలకు ప్రధాన మార్గమైన ఈ గేటు గడిచిన నాలుగు నెలలుగా మూసి ఉంచడం వల్ల వ్యాపార లావాదేవీలు స్థంబించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు వేగం పెంచి. తక్షణమే మధ్య గేటు ను వినియోగంలోకి తేవాలని కోరారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అక్కడ ఆర్వోబీ లేదా అండర్ బ్రిడ్జి నిర్మాణంపై దృష్టి సారించాలని ఎంపీ రవిచంద్ర పార్లమెంట్ లో రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా పెండ్లి అంజయ్య ఎన్నిక

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి-** యాదవ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా మూడవసారి పెండ్లి అంజయ్య యాదవ్ ఎన్నికయ్యారు.జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ సోమవారం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో నియామక పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా పెండ్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో మరోమారు జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర నాయకులు, కుల బాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యాదవ కులస్తుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

# కన్నెగంటి వెంకటయ్య కవితా సంపుటి

## 'భుజం మీద భూమి' పుస్తకాన్ని ఆవిష్కరించిన డీఇఓ సోమశేఖర శర్మ

**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి 17:** ప్రముఖకవి,వాగ్గేయకారుడు,కన్నెగంటి వెంకటయ్య కవితా సంపుటి "భుజం మీద భూమి" పుస్తకాన్ని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ న్యూవిజన్ కాలేజ్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులు జాషువా సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రముఖ సాహిత్యవిమర్శకులు గా గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ కన్నెగంటి గారి "భుజం మీద భూమి" పుస్తకంలోని అంశాలు, హృదయంలో దాగి ఉన్న భావాన్ని, సాహిత్యాన్ని చాలా చక్కగా అర్థవంతంగా సభికులకు అర్థమయ్యే విధంగా ఆవిష్కరింప జేశారని అన్నారు. కవిలో దాగి ఉన్న దళిత సాహిత్యాన్ని, వామపక్ష భావజాలాన్ని సాహిత్య స్వరూపాన్ని కళ్లకు కట్టే విధంగా ఆధ్యాంతం సభికులకు ఆనందింపజేసే విధంగా పాటల ద్వారా, మాటల ద్వారా రంజింపజేశారన్నారు. కవి ఐనాల సైదులు "భుజం మీద భూమి" పుస్తకాన్ని సూక్ష్మంగా కవిలో దాగి ఉన్న సాహిత్యాన్ని నేటితరం యువతీ యువకులకు, సాహిత్య ప్రేమికులకు అద్దం పట్టే విధంగా చాలా చక్కగా వివరించడం జరిగిందని అన్నారు. ఈ పుస్తకాన్ని కన్నెగంటి వెంకటయ్య జన్మస్థలం అయిన లాలాపురం ప్రముఖ సీపీఎం జిల్లా నాయకులు సంక్రాతి మధుసూదన్ రావుకి అంకితం ఇచ్చి, పుస్తకాన్ని వారి కుమారుడు సంక్రాంతి రవికుమార్ కు అందజేశారు. సభాధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు గాయకుడిగా, గేయ రచయితగా కవిగా ఉన్న కన్నెగంటి నేటి నుండి బుక్కు రూపంలో బుక్ అయిపోయాడు అని చమత్కరించారు. ఈ కార్యక్రమంలో లాలాపురం గ్రామం నుండి కన్నెగంటి చిన్ననాటి స్నేహితులు హాజరయ్యారు. గాయకుడు, కవి, వాగ్గేయకారుడు, గజల్స్ రచయిత అయిన కన్నెగంటి వెంకటయ్య మాట్లాడుతూ తాను చదువుకునే రోజులలో ప్రధానంగా బువ్వ కొరకు స్కూల్ కి వెళ్లడం జరిగిందన్నారు. ఇక్కడ నుండి తన ప్రయాణం ఉస్మానియా యూనివర్సిటీ వరకు వెళ్లి, నేడు అప్పల నరసింహాపురం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్ననంటే దానికి కారణం తన తల్లిదండ్రులు, వారు తన చదువు విషయంలో ఎన్నో త్యాగాలు చేయడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. అందులో తన తమ్ముడు శ్రీను సగభాగమై అటు కుటుంబానికి, ఇటు తనకు కొండంత అండై తన ఎదుగుదలకు తోడ్పాటు అందించడం జరిగిందని అన్నారు. కన్నెగంటి మాట్లాడుతూ నా అర్ధాంగి అరుణ కుమారి అటు కుటుంబాన్ని, పిల్లల్ని నా సాహిత్యంలో



సగభాగమైందని చెప్పారు. నేను చదువుకునే సమయంలో మా ఊరిలో సమాజంలో ఉన్న కుల వివక్ష కృంగదీసేదని, అయినప్పటికీ చదువే అన్నిటికీ పరిష్కారం మార్గంగా భావించి లాలాపురంలోని నా స్నేహితుల సహకారంతోనే నేను ముందడుగు వేస్తూ ఆ మార్గంలో, ఆ రోజుల్లో సమాజాన్ని పట్టిపీడిస్తున్న సారా వలన అనేకమంది జీవితాలు నా కళ్ళముందే కనుమరుగైన ఆ సందర్భంలో నేను రాసిన "ఆక్కో సారాయి చుక్క" పాటతో నేను ఈ ప్రపంచానికి పరిచయం అవ్వడం జరిగిందని అన్అన. అక్కడ నుండి నా ప్రయాణం సినారె రాసిన గజల్స్ ద్వారా నేను పనిచేసిన అశ్వరావుపేట, ముదిగొండ, చెరువు మాదారం జిల్లా పరిషత్ హైస్కూల్‌లలో సాహిత్యం మీద ప్రేమతో పిల్లలచే అనేక రచనలు వారిచేత వ్రాయించడం జరిగిందని తెలిపారు. వారు జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో అనేక బహుమతులు పొందడం జరిగిందని, వారిని సాహిత్యంలో నాకంటే ఎక్కువగా తయారు చేయడంలో నేను కృత నిశ్చయైనాను. నన్ను సన్మార్గంలో నడిపించిన సంక్రాంతి మధుసూదన్ రావుకి అంకితం ఇవ్వడం తనకు చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, తెలంగాణ గవర్నమెంట్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి, లాలాపురం సిపిఎం పార్టీ నాయకులు చింత నిప్పు చలపతిరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, ఖమ్మం జిల్లా తెలుగు సాహిత్యతెలుగు రచయితలు కొమ్మవరపు, గద్దపాటి శ్రీనివాసరావు,శేషగిరి పోతగాని, దేవయ్య, సునంద,అరుణకుమారి,కొండ్రుబ్రహ్మం, సంక్రాంతి చంద్రశేఖర్,రవికుమార్, ఉత్తంకుమార్, రమేష్, మాజీ సర్పంచి సంక్రాంతి చంద్రశేఖర్, చింత నిప్పు కృష్ణారావు, రామారావు, జానీ, పాషా దామోదర్, గట్టి గుండె వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.









# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**జూలూరుపాడు, మార్చి 17 (నవభూమి ప్రతినిధి)** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(టి యు సి ఐ ) రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగంగా ఆ పార్టీ నేత ఏదులాపురం గోపాలరావు ఆధ్వర్యంలో సోమవారం మండల అభివృద్ధి అధికారి కి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత 5 నెలలు గా పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించాలని జీతం పై ఆధార పడి జీవిస్తున్న కార్మికులకు క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ధన్వంతరరావు, పంచాయతి కార్మికులు తంబర్ల లక్ష్మి వినోద్, రాంబాబు, నాగు,నరేష్, వెంకటేశ్వర్లు, హనుమంతరావు, నరసింహ రావు,



సేవ్యా, తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం పథకం కింద గిరిజన నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

### గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి

**ఖమ్మం కలెక్టరేట్, మార్చి 17:** ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద గిరిజన నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని ఖమ్మం గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ తెగలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద గిరిజన నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ గిరిజన యువత https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు కలెక్టరేట్ లోని ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం నందు సంప్రదించాలని ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆదివాసి నాయకుడు కొమరం నర్సింహారావు మరణం ఆదివాసీలకు తీరని లోటు



**గుండాల మార్చి 17 నవభూమి:** ఆళ్ళపల్లి మండల పరిధిలో మర్కోడు గ్రామ పంచాయితికి చెందిన జిన్నెలగూడెం గ్రామము కొమరం నర్సింహారావు దొర ఆదివాసి నాయకుడు. ఆదివారం తెల్లవారుజామున గుండె పోటుతో మరణించటం చాలా బాధకరమైన సంఘటన. ఆయన లేని లోటు ఆదివాసి ఉద్యమానికి తీరని లోటు అని టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు అన్నారు. ఎంతో ఆప్యాయంగా పలకరించే నీ చిరునవ్వు లేదనే ఊహే చాలా బాధగా ఉందన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలియ చేశారు. వారి కుటుంబం సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో కొమరం హనుమంతరావు, మాజీ జడ్పీటీసీ పడిగ సమ్మయ్య, మాజీ యంపిపి పాయం రామనర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆదివాసీ ఐక్య కార్యాచరణ మండల అధ్యక్షులు పాయం రమేష్, వివిధ పార్టీల నాయకులు ఆదివాసీ ఉద్యోగస్తులు కొమరం రాంబాబు, పాయం పురుషోత్తం, మాజీ సర్పంచ్ శంకర్ బాబు, తాళ్ళపల్లి, వెంకన్న, గోగ్గల వెంకటేశ్వర్లు, రామనాథం, కొమరం వెంకన్న, వెంకటకృష్ణ, భాస్కర్, పెద్దలు, బంధువులు, స్నేహితులు, ఆత్మీయ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కుంగ్‌ఫూ కరాటే పోటీలో గోల్డ్ మెడల్

**గుండాల మార్చి 17 నవభూమి:** గుండాల మండలం ముత్తపురం గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మెడ జనప్రియ, మార్తఅఖిల్, జోగ మల్లికార్జున కొత్తగూడెం లో జరిగిన రాష్ట్ర స్థాయి కుంగుఫూ కరాటే పోటీలో గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించారు. కరాటే మాస్టర్ మంకిడి సుధాకర్ నేతృత్వంలో శిక్షణ పొంది మెడల్ సాధించారు. విద్యార్థులను,కరాటే మాస్టర్‌ను తల్లిదండ్రులుఉపాధ్యాయులు అభినందించారు



# పారిశుధ్య సిబ్బందికి రంజాన్ తోఫా అందజేసిన మక్బుల్



**ఖమ్మం, నవభూమి మార్చి 18:** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరం 23వ డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్ పారిశుధ్య సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేశారు. ముస్తఫా నగర్ మసీదులో సోమవారం తన సొంత ఖర్చులతో సమకూర్చిన డ్రెస్ లను పారిశుధ్య కార్మికులకు బట్టలతో పాటు వారు తాగేందుకు స్టీల్ వాటర్ బాటిల్ లను అందజేశారు. ఖమ్మం కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది మహిళలు, పురుషులు, ట్రాక్టర్, ఆటో డ్రైవర్లు తదితరులకు పురుషులకు పాయింటు షర్టు, స్త్రీలకు చీరలను రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంతో పాటు తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేందుకు పాటుపడుతున్న పారిశుధ్య సిబ్బందికి రంజాన్ మాసం పర్వదినాలను పురస్కరించుకొని తన వంతుగా యూనిఫామ్ ను అందించడం సంతోషంగా ఉందన్నారు. రంజాన్ నెలకు ఎంతో విశిష్టత ఉందని, అల్లా దయతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఒక్కపొద్దు రోజులలో ముస్లింలు ఎంతో నిష్టగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ఉంటారని ఈ రోజులలో ఒక మంచి పని చేస్తే అది అందరికీ మేలు జరుగుతుందని కురాన్ లో చెప్పబడిందన్నారు. ఒక్కరోజు పారిశుద్ధ్య సిబ్బంది విధుల్లోకి రాకపోతే ఆ వీధులు మురికి కుపంగా మారుతాయని పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడంలో పారిశుధ్య సిబ్బంది కీలకంగా వ్యవహరిస్తారని అటువంటి సిబ్బందికి నూతన వస్త్రాలు అందించటం తన కర్తవ్యంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇలియాస్, ఎస్.కె సలీం, జామాల్, అజూ, జాకిర్, మునఫూ, కరిమూల, లాల డివిజన్ పెద్దలు మహమ్మద్ జాన్ తదితరులు పాల్గొన్నారు

# ఆశాలకు రూ.18వేలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్
- పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి






**పాల్వంచ మార్చి 17 నవభూమి ప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ,18వేలు ఫిక్స్ వెతనం నిర్ణయించాలని అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని ఆశ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, ఎమ్మార్వో కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ మాట్లాడుతూలి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా పోరాటాలు నిర్వహించిన స్పందించలేదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషకాలను 18వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పారితోషకం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని, ఆశలకు పని భారం తగ్గించాలని పెండింగ్ లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ కు ప్రమాద బీమా ,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రసూతి సెలవులు పైన సర్క్యులర్ ను వెంటనే జారీ చేయాలని హెల్త్ కార్డ్స్ ఇవ్వాలి ఆశాలకు జాబ్ చార్ట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం సీఐటీయూ పట్టణ కన్వీనర్ కే సత్య, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ఉషా, యాశోద, సుజాత, శ్రీలక్ష్మి, సువార్త, జయ, మరియమ్మ, విజయ, పావని, దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఇతరుల మార్కులతో పోల్చుకొని ఒత్తిడికి గురి కావొద్దు

- మానసికంగా ధైర్యంగా ఉండండి
- పరీక్షలు రాసే విద్యార్థులకు మానసిక వైద్యులు డా.రాగిణి సూచనలు
- విశ్వశాంతి విద్యార్థులతో





**సత్తుపల్లి, నవభూమి, మార్చి 17 :** పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు హైదరాబాద్ ఎర్రగడ్డ మానసిక వైద్యశాల వైద్య నిపుణురాలు డాక్టర్. రాగిణి సోమవారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అధిక శాతం మార్కుల సాధనలో భాగంగా కొందరు విద్యార్థుల్లో ఓ రకమైన ఆందోళన సహజమన్నారు. ఈ క్రమంలో శారీరకంగా, మానసికంగా అలసిపోయి ఆందోళన చెందుతారన్నారు. పరీక్షల సమయంలో మానసిక స్థితి బాగుండాల న్నారు.ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. మానసికంగా ధైర్యంగా ఉన్నప్పుడు మెదడు చురుగ్గా పనిచేస్తుందన్నారు. తద్వారా మంచి ఫలితాలను సాధిస్తారన్నారు. మానసిక ఆందోళన, ఒత్తిడి దూరం చేసుకుని స్వేచ్ఛగా పరీక్షలు రాస్తే ఆశించిన విజయం సొంతం చేసుకోవచ్చని డా .రాగిణి వివరించారు .పోషక విలువలతో కూడిన ఆహారం, తగిన విశ్రాంతి అవసరమన్నారు.శారీరక , మానసిక ఒత్తిడికి గురైనట్లు అనిపిస్తే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు చెప్పాలన్నారు. పరీక్షలే జీవితం కాదు కనుక ఇతరుల ర్యాంకులతో పోల్చుకొని ఆత్మ న్యూనత భావానికి గురి కావద్దన్నారు. తల్లిదండ్రులు తరచూ పిల్లలతో మాట్లాడుతూ వారిని ప్రోత్సహించాలని న్నారు.పిల్లలు ఒత్తిడికి గురైనట్లు అనిపిస్తే మానసిక వైద్యులతో కౌన్సిలింగ్ ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఒత్తిడిలో ఉన్నప్పుడు పిల్లలు ఆహారం పట్ల ఆసక్తి తగ్గిస్తారన్నారు. ఫలితంగా వారిలో ఏకాగ్రత తగ్గుతుందన్నారు. సమయానుకూలంగా తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలని సూచించారు. నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం, పాలు, పండ్లు, ఆకుకూరలు కలిగిన పోషక ఆహారం తీసుకోవడం మంచిదన్నారు

# ఉస్మానియా యూనివర్సిటీపై ఆంక్షలు సరికాదు



**గార్ల, నవభూమి, మార్చి 17:** ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలకు నిలయమైన ఉస్మానియా యూనివర్సిటీ లో ధర్నాలు, నిరసనలు చెయడాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సరైన విధానం కాదని బిజెపి మహిళా మోర్చా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు గుండె బోయిన నాగమణి సోమవారం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులపై ఆనాటి పాలకులు ఊరూరా ఉక్కుపాదం మోపి విద్యార్థి ఉద్యమం పై ఏలాంటి నిషేధాజ్ఞలు విధించ లేదనే విషయం ఆమె గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతికూల ప్రభావం అంటూ సాకుగా చూపి అణచి వేత చర్యలకు దిగిందని విమర్శించారు. నిషేధంపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని నాగమణి కోరారు

# దినసరి కార్మికుల వేతనాలు పెంచాలి



**గార్ల, నవభూమి, మార్చి 17:** ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో దినసరి వేతనం వంటలు నిర్వహిస్తున్న ఓట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వు 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం గార్ల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఎదుట కార్మికులు చేపట్టిన దీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ చాలిచాలని వేతనాలతో కార్మికుల కుటుంబాలు దుర్భర జీవితాలను గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి కూలీ వేతనాలు పెంచడం తో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న సౌందర్యాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు వీరన్న, సత్యం, నరసింహారావు, బాబు రావు, సీతా రాములు, వెంకన్న, శోభ రాణి, లక్ష్మి, సూరమ్మ, తిరుపతమ్మ, శేఖర్, పార్వతి, రమణ, ఝాన్సీ, తార, పాల్గొన్నారు

# ప్రజావాణిలో సమస్యలకి పరిష్కారం: తాసిల్దార్




**ఎర్రుపాలెం,నవభూమి, మార్చి 17 :** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు ఉపయోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తాసిల్దార్ మన్నె ఉషా శారద ఎంపీడీవో బి సురేందర్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11గంటలకు ప్రారంభమైన కార్యక్రమానికి మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు హాజరై తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. మండల ప్రజలు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలోతమ సమస్యలు తెలిపి పరిష్కరించుకోవాలని తాసిల్దార్ ఉషా శారద,ఎంపీడీవో సురేందర్ సూచించారు.కొన్ని శాఖల అధికారులు ఎటువంటి పనుల వత్తిడి లేకపోయినా ప్రజావాణి కార్యక్రమానికి గైర్ హాజరవుతున్నారు.అలా గైరాహాజరైన వారిపై ఉన్నతాధికారులుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్,యుడిసి శిరీష,నరేష్,జానీ,షఫీ, భాష,వరలక్ష్మి,ఎంపీవో శ్రీలక్ష్మి,ఐసిడిఎస్ ఎసిడిపిఓ కృష్ణ శ్రీ,మిషన్ భగీరథ ఏఈ ప్రసన్న,ఏఈఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే కుట్రను తిప్పికొట్టాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ డిమాండ్
- సీఐటీయూ ఆధ్వర్యంలో పాల్వంచ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు
- పిఎం శ్రీ, మొబైల్ అంగన్వాడీ సెంటర్లను వెంటనే రద్దు చేయాలి





**పాల్వంచ మార్చి 17 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలనీ, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ మినీ టీచర్ సమస్యలు వెంటనే పరిష్కరించాలనీ, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగిన కేటాయింపులు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ డిమాండ్ చేశారు. భారత దేశంతో పాటు, మన రాష్ట్రంలో ఐసిడిఎస్ ప్రారంభమై 50 సంవత్సరాలు అవుతుందనీ, ఈ కాలంలో ఐసిడిఎస్ సేవలు అనేక మన్ననలు పొందాయాయని, ఐసిడిఎస్ సంస్థాగతం చేయాలని ఇందులో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్ను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేయాలని కోరుతూ సోమవారం పాల్వంచ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని సీఐటీయూ ఆధ్వర్యంలో ము ట్టడించారు. అనంతరం పాల్వంచ పట్టణ కన్వీనర్ కే సత్య అధ్యక్షతన జరిగిన సభలో దొడ్డ రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వహించటం లేదనీ, పైగా పేద ప్రజలతో పాటు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు నష్టం కలిగించే ఐసిడిఎస్ ను ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయాలు అనేకం చేసిందన్నారు .ఇలాంటి పరిస్థితిలో అనేక హామీలతో అధికారాలతో వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యతిరేక విధానాలను అమలు చేయాలని చూడడం అన్యాయమన్నారు . అంగన్వాడి కేంద్రాల్లో పోటీగా మూడు, ఆరు సంవత్సరాల పిల్లలతో పిఎం శ్రీ పథకం కింద ఫ్రీ ప్రైమరీ ఎలిమెంటరీ కేంద్రాలను 28 జిల్లాల్లో 56 కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిందనీ అన్నారు. ఈ నిర్ణయం ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే చర్యలు తప్ప మరొకటి కాదనీ విమర్శించారు. ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు రాష్ట్రంలో మొబైల్ అంగన్వాడి సేవలను పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కొంత విధానాన్ని తెలియజేస్తున్నదనీ, ఇది కూడా ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే చర్యలే నని దీనివల్ల అంగన్వాడీ కేంద్రం లో టీచర్స్, హెల్పర్స్ అందించే సేవలు ప్రజలకు దూరం అవుతాయి ఇవేవీ లేకుండా కేవలం ప్రజలకు టి హెచ్ ఆర్ ఇస్తే సరిపోతుందని ప్రభుత్వం అనే చెప్పకనే చెబుతుందనీ , వీటితోపాటు వచ్చే విద్యాసంస్థ సంవత్సరం నుండి రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం చట్టాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదనీ అన్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నది ఇవన్నీ అమలు జరిగితే రాష్ట్రంలో క్రమంగా ఐసిడిఎస్ బలహీనపడి శాశ్వతంగా మూతపడే ప్రమాదం ఉందన్నారు. పేద ప్రజలతో పాటు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ నష్టం కలిగించే నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని 24 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టివల్లో పొందుపరిచిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాటాల్లో సందర్భంగా ఇచ్చిన హామీలను అంగన్వాడీలకు సుప్రీంకోర్టు గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పులను వెంటనే అమలు చేయాలని , వీటి పరిష్కారం కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కేటాయింపులు పెంచాలని వారు కోరారు. మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష పెన్షన్స్ టిఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవోను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. అంగన్వాడీ టీచర్స్ హెల్పేర్ యూనియాన్ ప్రాజెక్ట్ నాయకులు పద్మ, అచ్చమ్మ, రమ్య, భాను, పద్మ, కృష్ణ వేణి, రాజ్యలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 48 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

- ఈ ఏడాదిలో 290 మొబైల్ ఫోన్లను రికవరీ
- వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్









**ఖమ్మం, క్రైం, నవభూమి, మార్చి 17 :** పోగొట్టుకున్న 48 మొబైల్ ఫోన్లను (సిఈఐఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్ తెలిపారు. బాధితులు పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు. ఈ సందర్భంగా సోమవారం సీపీ కార్యాలయం జరిగిన కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు 7 లక్షల విలువ గల 48 ఫోన్లను ట్రేస్ చేసి నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ఒక్కొక్క మొబైల్ ఫోన్ లక్ష యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 680 మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు సిఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 582 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి 290 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న, నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న, చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ నోడల్ ఆఫీసర్ ఏసీపీ వెంకటేశ్, ఎస్సై సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ హెమనాథ్, కానిస్టేబుల్ నరేష్, కానిస్టేబుల్ శ్రీను ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి

### సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ డిమాండ్



**బూర్గంపాడు మార్చి 17 నవభూమి:** బూర్గంపాడు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో మాట్లాడుతూ సారపాక మేజర్ గ్రామపంచా యతీలో 10,500 నెలవారి వేతనం ఇస్తున్న గ్రామపంచాయతీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్రామపంచాయతీ కార్మికులకు పర్మినెంట్ చేస్తామని వారికి కనీసం రూ.18000 ఇవ్వాలని, పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న కాలంలో వారి యొక్క టెంట్లు దగ్గరకు వచ్చి పంచాయతీ శాఖ మంత్రి సీతక్క వచ్చి హామీ ఇచ్చారు. అదే రకంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్నారు. వారు కూడా ఆనాడు వారి యొక్క కష్టాలను చూసి చలించిపోయారు. మేం అధికారంలోకి రాగానే మొట్టమొదటిసారి పంచాయతీ కార్మికుల యొక్క సమస్యల్ని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు ఎందుకంటే కరోనా టైంలో గోదావరి వరదలు 2022లో వచ్చినప్పుడు సారపాక పంచాయతీ కార్మికులు చేసిన శ్రమకు తగ్గట్టు ఫలితం ఉండాలని చెప్పినారు కానీ ఈరోజు వారికి ఇస్తున్న వేతనంలో నుంచే వెయ్యి రూపాయలు ప్రభుత్వం లాక్కుంది. మరి ఇచ్చిన హామీలు మర్చిపోయి ఉన్నదాంట్లోనే కోతలు పెడితే వారు ఎట్ల బతుకుతారు. అది కూడా నెలల తరబడి వేతనాలు వారి ఖాతాలో వేయకపోవడం వల్ల కార్మికులు విలవిల్లాడుతున్నారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన విజయ్ గాంధీ

### మండల ఆదివాసీ కమిటీ సమన్వయంతో ప్రారంభం

**బూర్గంపాడు మార్చి 17 నవభూమి:** మండల ఆదివాసీ సంఘం నేతృత్వంలో వేపలగడ్డ వేదికగా జరుగుతున్న ప్రీమియర్ లీగ్ సీజన్ – 2 క్రికెట్ టోర్నమెంట్ ను ఆయా ఆదివాసీ సంఘ నాయకులు, సభ్యుల సహాయ సహకారాలు, తోడ్పాటుతో కమిటీ వారి ఆత్మీయ ఆహ్వానము మేరకు ముఖ్యఅతిథిగా హాజరై, టోర్నీని ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్ గాంధీ. ఈ టోర్నీ కార్యక్రమంలో ఆదివాసీ మండల అధ్యక్షులు తాటి సత్యనారాయణ, వేపలగడ్డ మాజీ సర్పంచ్ కుంజా చిన్నబ్బాయి, ఉప్పసాక మాజీ సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు, నకిరిపేట మాజీ సర్పంచ్ శేర్పా వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు తాటి వెంకటేశ్వర్లు, కుంజా కృష్ణ, ఎడమ రామారావు, మాజీ వార్డు సభ్యులు కుంజా రాంబాబు, మేనేజ్మెంట్ సభ్యులు మెండి భాస్కర్, దనసరి శ్రీను, బొర్రా వీర్రాజు, తాటి రామారావు, కాకా రవి, స్థానిక ఆదివాసీ యువత కుంజా ప్రవీణ్ కుమార్, షకీల్, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.





## ఎస్సీ వర్గీకరణ అనుసరించి ఉద్యోగాలను భర్తీ చేయాలి

■ **డాక్టర్ తడికమళ్ళ శేఖర్ డిమాండ్**

**ఖమ్మం, నవభూమి మార్చి 17 :** మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తెలంగాణాలో ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 1,2,3 అన్ని ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల ఖమ్మం ఎదురుగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలో సోమవారం పీజీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తడికమళ్ళ శేఖర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ లలో మాదిగ లకు గత 50 ఏళ్ళ నుండి అన్యాయం జరుగుతుందని ఈ అంశాన్ని 1965 లోనే బిఎన్ లోకూర్ కమిషన్ నివేదిక లో పేర్కొన్నారని తెలిపారు. తర్వాత రాష్ట్ర స్థాయిలో వేసిన జస్టిస్ రామచంద్రరావు, జాతీయ స్థాయిలో వేసిన ఉషా మెహ్రా కమీషన్లు కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించాయి. మంద కృష్ణమాదిగ 30 ఏళ్ళుగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఎత్తిన జెండా దించకుండా వర్గీకరణను సాధించారని గుర్తుచేశారు. నేడు



వర్గీకరణ ఫలాలు అందుకునే సమయం వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు అన్ని ఉద్యోగ నియామకాలు నిలిపివేసి చట్టం చేసిన తర్వాత ఉద్యోగాలు భర్తీ చేస్తే మాదిగ నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు. ఈ దీక్షలో డాక్టర్ మోదుగు శ్యామ్ బాబు, డాక్టర్ నూకపొంగు రవిబాబు, డాక్టర్ పేరెల్లి కోటి, డాక్టర్ అద్దంకి తిలక్, పీజీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## సిఐటియు ఆధ్వర్యంలో ఆశా సమస్యలపై ధర్నా

■ **అంగన్వాడి సమస్యలపై సిడిపిఓ కు వినతి**

**బూర్గంపాడు మార్చి 17 నవభూమి:** బూర్గంపాడు మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలపై సోమవారం బూర్గంపాడు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ముజాహిద్ కు వినతి పత్రాన్ని సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. అదే విధంగా అంగన్వాడి వర్కర్స్ తో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో సిడిపిఓ రేవతి కి సమస్యలతో కూడిన వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్స్ డ్ వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, రిటైర్మెంట్ అయితే ఐదు లక్షలు ఇవ్వాలని ఆయన అన్నారు.ఆశాల జీతంలో సగం పింఛన్ గా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా 18వ తేదిన జరిగే అంగన్వాడీ వర్కర్స్ ధర్నాను, కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన అన్నారు.



అంగన్వాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ నాయకులు రాయల వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు పేరాల శ్రీనివాస రావు, బిఆర్ఎస్ నాయకులు కొనకంచి శ్రీనివా సులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అనసూర్య, జ్యోతి లీల, దేవామణి, ఆశా వర్కర్లు ఎం. బుచ్చమ్మ, ఈ తారా దేవి, పి చిట్టెమ్మ, వీకలావతి, ఎం.నాగమణి, బాయమ్మ, కృష్ణవేణి, ప్రమీల పాల్గొన్నారు

## బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి నామినేషన్లు దాఖలు



**కొత్తగూడెం మార్చి 17 నవభూమి ప్రతినిధి:** బీజేపీ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లా కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ మౌళి జిల్లాలోని అధ్యక్ష, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లకు పోటీ పడే వారి నుండి సోమవారం నామినేషన్ లు స్వీకరించారు. నామినేషన్ లు వేసిన వారిలో మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ప్రస్తుత జిల్లా అధ్యక్షులు కే వి. రంగాకిరణ్, సీనియర్ నాయకులు భూక్యా సీతారామ్ నాయక్, సోమసుందర్, ఆకుల నాగేశ్వరావు, శ్రీనివాస రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు నామినేషన్ వేసినారు. అనంతరం జిల్లా రిటర్నింగ్ అధికారి రాజమౌళి మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా ఒక్క బీజేపీ పార్టీ లోనే జిల్లా అధ్యక్షుల ఎన్నిక జరుగుతుందని అన్నారు. పోటీ చేసిన ప్రతి ఒక్కరికి కొన్ని సార్లు అనుకున్న పదవులు రాకున్నా కేవలం దేశం కోసం





సమాజం కోసం పని చేసే నాయకులు కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ అన్నారు. బీజేపీ లో పని చేసే ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పోడియం బాలరాజ్, ముస్కు శ్రీనివాస రెడ్డి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, పైడిపల్లి రావేందర్, వెంకట్ రెడ్డి, సి హెచ్. శ్రీనివాస్, గాంధీ, శ్రీధర్, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా సహకారంతో పరీక్షా సామగ్రి పంపిణీ

**మహబూబాబాద్ టౌన్, మార్చి 17, నవభూమి:** తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా (యుఎస్ఏ) సహకారంతో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ కంబాలపల్లి పాఠశాలలో 71 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు అధ్యక్షత వహించారు.

## మండలం పర్యటించిన జిల్లా కలెక్టర్ వి జితిష్ పాటేల్

### ఐటిడిఏ పిఓ రాహుల్
### కేంద్ర ఎస్టి కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్
### మాజీ మంత్రి జలగం ప్రసాదరావు





**అన్నపురెడ్డిపల్లి మార్చి 17 నవభూమి:** మండల పర్యటనలో భాగంగా మర్రిగూడెం గ్రామంలో గాలం వలరాజు అధ్యార్యంలో జిల్లా కలెక్టర్ వి జితేష్ పాటేల్ కు రైతులు తమ సమస్యలు గురించి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ గిరిజన రైతులకు సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ కింద విద్యుత్ లైన్లు మోటార్లు అందిస్తామని కలెక్టర్ చెప్పారు. అయితే గిరిజన రైతులు ఎవ్వరు కొత్తగా అడవి నరకి సాగు చేయరాదని, అర్హత కల్గిన రైతులకి అందరికీ ప్రభుత్వ తరుపున సహకారం అందిస్తామని చెప్పారు. అక్కడున్న రైతులు తమకు సహాయసహకారాలు అందిస్తున్న మాజీ ముఖ్యమంత్రి తనయుడు మాజీ మంత్రి జలగం ప్రసాదరావుకి స్థానిక సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాలం వలరాజు కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, మండల ఆదివాసీ నాయకులు గాలం నాగేశ్వరావు, కాటమరాజు, గాలం రాంబాబు, కొర్రి వీరభద్రం, మోడియం నాగేష్, అద్దనపు వీర్రాజు, సిరికొండ రవి, గడ్డం భద్రమ్మ, జంగిలి పాపయ్య, నరగొర్ల అప్పారావు, యట్టనుక నరసింహారావు, గాలం నాగ మల్లరావు, మల్లిఖార్జున్ రావు, గాలం గోపాలరావు, కోటేశ్వరరావు, బన్నె నాగేశ్వరరావు, పూర్ణ చంద్రరావు, అట్లా పుల్లారావు, జంగిలీ నాగేశ్వరావు, నరసింహరావు, గడ్డం గోపులు, సడియం రఘు, లక్ష్మణ్, మడకం నాగేశ్వరావు, బజీని కాశయ్య, కోమటి శివ, మమ్మిల్ల తిరపతి రావు, గాలం ఖుషిమ్మీర, జాంగిలి బిక్షం, బట్టు అప్పారావు, కోమటి రమేష్, పుచ్చకాయలు మంగయ్య, గాలం నందు, గోపరాజు, గాలం శివసాయి, సడియం నారాయణ, శ్రీను, వెంకన్న జలగం వెంగళరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

- చేయూత ట్రస్ట్ సేవలు అభినందనీయం
- 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాన్లు అందజేత



**బూర్గంపాడు మార్చి 17 నవభూమి:** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు ఎదగాలని మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మొరంపల్లి బంజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి నుంచి పది వరకు చదివే విద్యార్థులు ఇంటికి పునాదులు లాంటి వారిని అలాంటి పునాదులు దృఢంగా ఉన్నప్పుడు ఇల్లు దృఢంగా ఉంటుందని 10వ తరగతి చదివే విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణశశాతం పొంది పాఠశాలకు, చదువులు చెప్పిన గురువులకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరుని తీసుకొచ్చే విధంగా మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గౌరవం పెంచే విధంగా 100% పాస్ కావాలని ఆకాంక్షించారు. కృషి పట్టుదల క్రమశిక్షణ ఉంటే సాధించలేనిది ఏమీ లేదని అలాంటి వారు భవిష్యత్తులో అనేక విజయాలు సాధిస్తానన్నారు. అదేవిధంగా నేటి సమాజంలో ఒకరికి ఒకరు సహాయం చేయడం అరుదైన విషయం పెరుగుతున్న కాలానికి అనుగుణంగా స్వార్థాలు పెరిగి పక్కవాడు ఏమైతే నాకేంటి నా లాభం నాకు కావాలన్న రీతిలో సమాజంలో చాలామంది ఉంటే దానికి భిన్నంగా పేదవారికి అండగా ఉండేందుకు అందులో విద్య వైద్య పరంగా నిరుపేదలకు మేమున్నామంటూ మా చెయ్యి ఇచ్చి చేయూతగా అండగా నిలబడతామని మొరంపల్లి బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారు అండగా నిలబడటం చాలా అభినందనీయమన్నారు. గత సంవత్సరన్నరుగా వారు చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమంలో తనని కూడా ఆహ్వానించడం తన అదృష్టంగా భావించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, పాఠశాల అభివృద్ధి కమిటీ కైపు సుబ్బరామిరెడ్డి, మేడం లక్ష్మీనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భవాని, ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, సహాయ కోశాధికారి గాది నర్సిరెడ్డి, సభ్యులు శనగ మల్లేశ్వరరావు, కామిరెడ్డి వెంకటరెడ్డి, బెజ్జం వెంకటరామిరెడ్డి, బాలు, సోము ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాస దీవెనలు అందరికీ అందాలి: వేల్పుల

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు







**జూలూరుపాడు,మార్చి 17 (నవభూమి ప్రతినిధి)** రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష పాటిస్తున్న ముస్లింలకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జామా మసీదు లో సోమవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి తో పాటు నాయకులు దొండపాటి వాసు,దుద్దుకూరు మధుసూదన్ రావులు హాజరయ్యారు.గత కొన్ని సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసే సంప్రదాయాన్ని తెలంగాణ ఉద్యమకారుడు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు కొనసాగిస్తున్నారు.దానిలో బాగంగా సోమవారం ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి మత సామరస్యాన్ని చాటి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠిన మైన ఉపవాస దీక్షలు పాటించి రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్ లో పాల్గొని అల్లా పట్ల విశ్వాసాన్ని,తోటి వారి పట్ల ప్రేమ దయను వ్యక్తం చేయటం అభినందనీయం అని అన్నారు. ముఖ్యంగా పేదలకు దాన ధర్మాలు చేయుట నిర్బంద క్రియ గా పాటించి మానవుల పట్ల బాధ్యతను నెరవేరుస్తున్నారు. భారత దేశం లో హిందూ ముస్లిం ల అనుబంధం ఈనాటిది కాదన్నారు.వందల ఏళ్లు గా కొనసాగు తుందన్నారు.తెలంగాణ పల్లెల్లో ముస్లింల పండుగలలో హిందువులు, హిందువుల పండుగ లలో ముస్లింలు పాల్గొని అందరూ కలసి మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా మౌల్వి సాబ్ ను శాలువాతో అభినందించారు.హాజరైన పెద్దలను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు సయ్యద్ యాసీన్,షేక్ ఖాసీం,షేక్ మైబు, షేక్ కరిముల్లా, సిద్ధిక్,గఫూర్,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ గుడికి రూ 50 వేల
# ఆర్థిక సహాయం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి మార్చి 17 (నవభూమి ):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఎల్లమ్మ గుడి స్థలానికి 50,000 రూపాయలు చందా ఇచ్చి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండలం మైలారం గ్రామంలో స్థానిక ఎస్సి కాలనీ లో %-%చిర్ర పంగ వాళ్లకు సంబదించిన ఎల్లమ్మ గుడి కి భూమి అవసరం నిమిత్తం, ఈ రోజ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి అడుగగా తక్షణమే స్పందించి భూమి అవసరానిక ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లిలేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి మరియు పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎల్లస్వామి, చిర్ర బిక్షపతి, చిర్ర ఎల్లయ్య, చిర్ర సోమన్న, చిర్ర యాకయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**ఆశాల వేతనాల పెంపునకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి**

**ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**

**తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి డిమాండ్**




**ములకలపల్లి మార్చి 17 నవభూమి:** ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ వి భాగ్యలక్ష్మి కి డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్ల వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చారని ఆశాలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఫిక్సిడ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ,ప్రమాద బీమా పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశాలకు పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆశాలకు 6 నెలల పిఆర్ సి ఎరియర్స్, లెప్రసీ పెండింగ్ బిల్లులు, 3 రోజుల పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాలకు పూనమ్ క్లాత్ తో కూడిన క్వాలిటీ యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఇన్సూరెన్స్ 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కీసరి జయ, మాణిక్యమ్మ, అన్నవరపు శైలెజ, పద్మ, కొండమ్మ, జ్యోతి, మీనాకుమారి, మేరీ, సిద్దమ్మ, అలివేలు, సావిత్రి, పార్వతి, లలిత, వెంకట నర్సమ్మ, యేసు మణి, అరుణ, కళ్యాణి, నాగరత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు

# బిసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా మోదీని కలవాలి

**జన్నారం, నవభూమి:-** సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులందరికీ బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్రం తరపున అభినందనలు. నడుస్తున్న పార్లమెంటు సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప జేయుటకు తెలంగాణ రాష్ట్ర అన్ని పార్టీల నాయకులు డిల్లీ వెళ్లి గౌ ప్రధాని నరేంద్ర మోడీ ని కలిసి కోరాలని రాష్ట్ర నాయకులను బీ సీ కే యూ పీ ఎస్ కన్వీనర్ గా కోడూరి చంద్రయ్య సోమవారం కోరారు.

# పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా అబ్బురామ్, లెనిన్ ఎన్నిక

- కోశాధికారిగా గాడేపల్లి వీరభద్రం
- ఉపాధ్యక్షుడి గా జగదీశ్, సహాయ కార్యదర్శిగా దారా శ్రీనివాస్










**పాల్వంచ మార్చి 17 నవభూమి ప్రతినిధి:** ఎంతో ఘనచరిత్ర కలిగిఉన్న, పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ ప్రెస్ క్లబ్ కు సోమవారం నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులుగా అనుమల గుర్తి అబ్బురామ్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ప్రజాస్వామ్య పద్దతిలో నిర్వహించిన ఎన్నికలలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా సంగీతం లెనిన్ ఎంపికైయ్యారు. ఈ ఎన్నికలకు కన్వీనర్ గా మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు వ్యవహరించగా, ఎన్నికల అధికారిగా మాజీ ప్రిన్సిపాల్ నరసింహ కుమార్ వ్యవహరించారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం ఆదివారం దరఖాస్తులను ఆవ్వనించగా, మొత్తం ఎనిమిది మంది సభ్యులు తమ నామినేషన్ లను గడువు ముగిసే సమయానికి అందచేశారు. ఇందులో అధ్యక్ష స్థానానికి అబ్బురామ్, ఉపాధ్యాక్ష పదవికి దారా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పదవికి సంగీతం లెనిన్, ఎం ఏ రజాక్, సహాయ కార్యదర్శి పదవికి మోరపల్లి జగదీశ్, కటుకూరి మహేష్, కోశాధికారి పదవికి గాడేపల్లి వీరభద్రం, పవన్ కుమార్ లు తమ నామినేషన్లు ఎన్నికల కన్వీనర్ కు స్థానిక ప్రెస్ క్లబ్ లో అందచేశారు. అయితే అధ్యక్ష స్థానానికి, ఉపాధక్ష్య స్థానానికి కేవలం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే రావటంతో అధ్యక్ష స్థానానికి పోటీ లో ఉన్న ఏ అబ్బురామ్ ను అధ్యక్షులుగా, ఉపాధ్యాక్ష స్థానానికి పోటీలో ఉన్న దారా శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. కోశాధికారి పదవికి పోటీలో ఉన్న ఇరువురిలో పవన్ కుమార్ తన నామినేషన్ ను ఉపాసంహరించు కోవటంతో గాడేపల్లి వీరభద్రం ను కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు ప్రజాస్వామ్య పద్దతిలో నిర్వహించిన ఎన్నికలలో ప్రధాన కార్యదర్శిగా సంగీతం లెనిన్, ఉపాధక్ష్యలుగా ఎం జగదీశ్ లు విజయం సాధించారు. మొత్తం ప్రెస్ క్లబ్ లో ఉన్న 42 మంది సభ్యులకు గాను 40 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో ఇద్దరు సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనలేదు. మొత్తానికి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి.

అనంతరం కొత్తగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను సీనియర్ జర్నలిస్ట్ లు జైనుల్లా బుద్దీన్, గగనం శ్రీనివాస, సుభాని, రాళ్లబండి కృష్ణమూర్తి, తోట రామకృష్ణ, చంద్ర నరసింహారావు, సంజీవ్, పుల్లారావు, వాజీద్, అజీమ్, శ్రీనివాస్‌లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ దొంగలను పట్టుకున్న పోలీసులు





**భద్రాచలం మార్చి 17 నవభూమి ప్రతినిధి:** ఫిబ్రవరి 19 తారీఖున భద్రాచలంలోని ఇందిరా మార్కెట్ ఏరియాలో ఉన్న దొంతు ప్రసాద్ కిరాణా కొట్టు లో ఉన్న మహిళ మెడలో నుండి బంగారు నాను త్రాడు మరియు నల్లపూసల గొలుసు దొంగతనం చేయగా వారిని పట్టుకొనుటకు గాను భద్రాచలం ఏఎస్పీ ఆదేశాల మేరకు భద్రాచలం సెక్షన్ ఇన్స్పెక్టర్ రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, రెండు బృందాలుగా ఏర్పాటు చేసి ఈ రెండు బృందాలకు సిడిఆర్ సెక్షన్లో నవీన్ అను అతను వీరికి సహాయం చేయడం జరిగింది. భద్రాచలం ఏఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో సోమవారం మధ్యాహ్నం సమయంలో పట్టణ ఎస్సై రామకృష్ణ పోలీస్ సిబ్బందితో పాటు భద్రాచలం చెక్పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా భద్రాచలం రోడ్డు వైపు నుండి సారపాక వెళ్తున్న ఒక మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు వస్తుండగా వారిని పోలీసు వారు ఆపే ప్రయత్నం చేయగా వారు ఆపకుండగా పారిపోవుటకు ప్రయత్నించే క్రమంలో పోలీసు వారు కొంత దూరం వెంబడించి వారిద్దరిని పట్టుకొని వివరాలు అడిగి తెలుసుకోగా వారి పేర్లు ఏ వన్. ఏ త్రీ. అను ఇద్దరూ, ఏ టు అను అతనితో కలిసి గతంలో దొంగతనం చేసి ఉన్న విషయాన్ని ఒప్పుకోవడం జరిగింది గతంలో ఇట్టి కేసులో ఎ –టు. ను ఈనెల 11వ తారీఖున అరెస్టు చేయడం జరిగిందని తరువాత వీరిద్దరి నుండి ఈరోజు ఇద్దరు పంచుల క్షణక్షంలో పంచనామా ద్వారా రెండు లక్షల 35 రూపాయల విలువ గల రెండు లక్షల 35 రూపాయల విలువ గల నాను పాడు 64 గ్రాములు, ఒక నల్లపూస గొలుసు 30 గ్రాములు, లను దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ ఒక మొబైల్ ఫోన్ వారి వద్ద నుండి స్వాధీనం పరచుకొని సీజ్ చేసి పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం జైలుకు పంపడం జరిగిందని విలేకరుల సమావేశంలో తెలియపరిచారు. ముద్దాయిలను పట్టుకొనుటకు చాటిచట్టంగా వ్యవహరించిన ఇన్స్పెక్టర్ బి రమేష్. మరియు వారి సిబ్బంది అయినా ఎస్ఐ బి రామకృష్ణ. కానిస్టేబుల్స్ సిహెచ్ రామారావు. డి లక్ష్మణ్ బి సతీష్ హెూంగార్డు పి తిరుపతి. వీరిని ఏఎస్పీ అభినందించారు

# నియోజకవర్గ అభివృద్ధికై కృషి చేస్తున్న ఎమ్మెల్యే జారే

- బడుగు, బలహీన వర్గాలపై చిత్తశుద్ధి నిరూపించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- మండల అభివృద్ధికై నాలుగున్నర కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే జారే
- కాంగ్రెస్ మండల నాయకుడు రాజేష్ ప్రశంస



**ములకలపల్లి మార్చి 17 నవభూమి:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన బిల్లును నేటి తెలంగాణ ప్రభుత్వం ఆమోదించడం శుభ పరిణామమని కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్.హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాల తరబడి ఎదురుచూస్తున్న బీసీ కులగణన చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యావత్ దేశానికి తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు అసెంబ్లీలో ఆమోదించిన బీసీ బిల్లుతో కాంగ్రెస్ ప్రభుత్వం వారి చిత్తశుద్ధిని నిరూపించుకుందని ఆయన అన్నారు. అదేవిధంగా రాజీవ్ యువ కిరణాల పేరుతో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున యువతకు ఉపాధి అవకాశాలు చూపించే విధంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు 24 గంటల్లో అశ్వరావు పేట నియోజకవర్గ అభివృద్ధి కై ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అని అన్నారు

# గుబ్బెడి తండా దుర్గమ్మ ఉత్సవాలకు రూ 15000 ఆర్థిక సహాయం చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 17( నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలో ని గూబ్బెట తండ లో జరుగుతున్న దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలకు స్థానిక నాయకుల వినతి మేరకు ఎస్ ఆర్ ఆర్ ఆధ్వర్యంలో 15000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన.. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయం ను కమిటీ సభ్యులకు పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి ఈ కార్యక్రమం లో మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్యాలి రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి స్థానిక పార్టీ నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**జన్నారం, నవభూమి:-** మండల కేంద్రం లోని గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు సోమవారం పీ సీ ఆర్ ఫౌండేషన్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ 32 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ప్లేట్లను పంపిణీ చేశామన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దుర్గం తిరుపతి, ప్రశాంత్,దేవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాన్ని విలేకరులు సద్వినియోగం చేసుకోండి

## టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు ముంత కృష్ణయ్య



**వీపనగండ్ల, మార్చి 18 నవభూమి-** వనపర్తి జిల్లా కేంద్రంలో నేడు మెడికోవర్ ఆసుపత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని మండల పరిధిలోని విలేకరులు సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు ముంత కృష్ణయ్య తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ విలేకరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వైద్య శిబిరంలో ఉచితంగా 2డికో, ఈసీజీ, షుగర్, బీపీ లాంటి పలు రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన తర్వాత మందులు, సలహాలు ఇస్తారని తెలిపారు

# రామవరం మాత శిశు ఆస్పత్రికి

# పురిటి నొప్పులు: కాన్పునకు లేదు భరోసా

- తరచూ వరంగల్‌కు రిఫర్ చేసి చేతులు దులుపుకుంటున్నారు
- రిఫరల్ కేసుల్లో 108లోనే సాధారణ కాన్పులు
- 2 నెలల్లో ఇలా 108లో 3 కాన్పులు





**కొత్తగూడెం మార్చి 17 నవభూమి ప్రతినిధి:** జిల్లా ప్రజలకు వరం రామవరం మాతా శిశు ఆసుపత్రి. కొత్తగూడెంలో వైద్య కళాశాల ఏర్పాటైన తర్వాత ఈ ఆసుపత్రిలో మహాద్భుతంగా సేవలందితాయని అందరూ భావించారు. ముఖ్యంగా గర్భిణీలకు కాన్పులు సులువుగా అవుతాయని,బాగా శ్రద్ధ తీసుకొని,జాగ్రత్తలు పాటించి, సుఖ ప్రసవానికి బాటలు వేస్తారని భావించారు. కానీ అంతా ఇందుకు భిన్నంగా జరుగుతుంది. అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్ల ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలను చిన్నచిన్న కారణాలతో వరంగల్ బాట పట్టిస్తున్నారు. మేము అక్కడిదాకా కాన్పుకి వెళ్లలేము ఇంటికైనా వెళ్ళిపోతామన్న కూడా మాత శిశు ఆరోగ్య కేంద్రంలో డ్యూటీ లో ఉంటున్న కానిస్టేబుల్ తో బెదిరించి మరి వరంగల్‌కు తరలిస్తున్నారు. రెండు నెలల్లో ముగ్గురిని ఇలా వరంగల్ కు రిఫర్ చేశారు. 108 లో వీరిని తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మహబూబాబాద్ సమీపంలో ముగ్గురికి కాన్పు కావడం అవీ సాధారణ కాన్పు కావడం విశేషం.

వివరాలు ఇలా ఉన్నాయి ఫిబ్రవరిలో టేకులపల్లి మండలానికి చెందిన గర్భిణీ కాన్పు కోసం రామవరం మాతా శిశు ఆసుపత్రికి వచ్చారు.

అయితే ఇక్కడ కాన్పు చేయలేమని, డాక్టర్లు లేరంటూ 108లో ఆమెను వరంగల్ ఎంజీఎం కు రిఫర్ చేశారు. మార్గమధ్యంలో మహబూబాబాద్ సమీపంలో పురిటి నొప్పులు ప్రారంభం కావడం తో 108 సిబ్బంది ఆమెను మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పండంటి కవలలకు(ఒక పాప, ఒక బాబుకు). ఇది సాధారణ కాన్పు కావడం విశేషం. ఇదిలా ఉండగా ఫిబ్రవరి 23వ తేదీన గట్టు మల్లకు చెందిన ఓ మహిళను కాన్పు కోసం రాగా ఆమెను కూడా వరంగల్కు రిఫర్ చేశారు. 108 లో వరంగల్ తరలిస్తుండగా మహబాద్ సమీపంలో సాధారణ కానుపైంది. పండంటి బిడ్డకు ఆమె జన్మనిచ్చింది ఇదిలా ఉండగా పాల్వంచ మండలం జగ్గుతండాకు చెందిన గర్భిణీ ఈ నెల 14వ తేదీ పాల్వంచ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి కాన్పు కోసం వెళ్ళింది. అయితే నొప్పులు రావడంలేదని ఆమెను వెనక్కి పంపారు. 15వ తేదీ ఉదయమే 108 లో ఆమె కొత్తగూడెం రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రానికి వచ్చింది. గంటలోపులోనే ఏమి చేయకుండానే ఇక్కడ కాన్పు చేయం అంటూ బలవంతంగా వరంగల్ కు తరలించారు. మార్గమధ్యంలో మహబూబాబాద్ వద్ద 108 అంబులెన్స్ లోనే ఆమెకు కాన్పు అయింది. ఇలా మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని నమ్ముకుని జిల్లాలోనే పలు మండలాల నుండి కాన్పు కోసం వస్తున్న మహిళలకు ఇక్కడ కాన్పు చేస్తారన్న భరోసా లేకుండా పోయింది. ఈ దుస్థితిని అటు ఉన్నతాధికారులు గాని,ప్రజా ప్రజాప్రతినిధులు కానీ, వైద్యాధికారులు గాని పట్టించుకోవడం లేదు. పలుమార్లు పత్రికల్లో దీనికి సంబంధించి వార్తలు వచ్చినప్పటికీ ఉన్నతాధికారులు లైట్ గానే తీసుకుంటున్నారు. అనేకసార్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి సైతం ఇక్కడ సమస్యలు వెళ్లినా కూడా పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు రావటం లేదన్న విమర్శలు ఉన్నాయి. మాత శశిశు అసుపత్రిలో అయిదుగురు ప్రసూతి వైద్య నిపుణులు ఉన్నారు. కొంతకాలం క్రితం వరకు మాతా సిసి ఆరోగ్య కేంద్రం నుండి మందులు బయటికి రాస్తున్నారని ఆరోపణలు వెల్లు వెత్తాయి. దీంతో మందులున్నా కూడా ఎందుకు డ్రగ్ స్టోర్ నుండి డ్రా చేయడం లేదంటూ మందులు బయటికి రాస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హెచ్చరించారు. ఒక సారి కలెక్టర్ మాత శిశు అస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు

కలెక్టర్ వార్నింగ్ ఇవ్వడంతో మందుల సమస్య కొలిక్కి వచ్చింది. కానీ కాన్పుల కోసం మాత్రం ఎటువంటి భరోసా లభించడం లేదు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు కొత్తగూడం ఎమ్మెల్యే దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొత్తగూడెం సార్వజన అస్పత్రి కి ఒక సూపరింటెండెంట్ ఉన్నారు. ఆయనే రామవరం ఆసుపత్రి ని కూడా చూసుకోవాలి. రామవరం లో ఇద్దరు వైద్యులకు ఆర్ ఎం ఓ బాధ్యతలు ఇచ్చారు. అయిన కాన్పుల పరిస్థితి మెరుగు పడటం లేదు. అక్కడ డ్యూటీ లో ఉండే కానిస్టేబుల్ గర్భిణీనులను వారి సంబంధికులను బెదిరించి మరీ వరంగల్ వెళ్లాలని హుకుం జారీ చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా రామవరం మాత శిశు ఆసుపత్రి కొత్తగూడెం పాలిట వరంగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# పదోతరగతి విద్యార్థులకు పాడ్స్, పెన్, పెన్సిల్స్ పంపిణీ

- పోనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్

**జన్నారం, నవభూమి :-** పోనకల్ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలు గర్ల్స్ హైస్కూల్, ఆశ్రమ హైస్కూల్,బాయ్స్ హైస్కూల్ లలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు,పదో తరగతి పరీక్షలు వుండడంతో వారికి పోనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ సోమవారం స్వంత ఖర్చులతో విద్యార్థులకు పాడ్స్, పెన్స్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు చాలా విలువైనవి అని,ఉన్నత చదువుల కోసం పదోతరగతి ఉత్తీర్ణత అవ్వడం మొదటి మెట్టు అని,విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్షలు వ్రాయాలని అన్నారు. రాష్టంలోనే పదోతరగతి ఉత్తీర్ణతలో మొదటి స్థానం పోనకల్ గ్రామంలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ విద్య అధికారి విజయ్ కుమార్, ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, అరవింద్,అప్పయి సాయి తదితరులు పాల్గొన్నారు







